162



విషయము నంబరు :- 66

రి.క.నం.3806/86, జి3,

విషయము :-అనకాపల్లి , వుడ్‌పేట, టి.యస్.నం.362 భా.లోని శ్రీమతి ఎ. భవనాదేవి యొక్క 10 హెచ్.పి.ఇ.ఎమ్. పిండిమిల్లు ప్లాను ఆమోదము గురించి.

------

అనకాపల్లి , వుడ్ పేట, టి.యస్.నం.362/ భా.లో 10 హెచ్.పి.ఇ.ఎమ్.పిండిమర ఆమోదము కొరకు శ్రీ మతి ఎ.భవాని దేవి యొక్క ప్లానును అనకాపల్లి మునిసిపల్ కమీషనరుగారు వారి యొక్క లేఖ ఆర్.సి.నం.1295/85, జి1, తే 10-12-85 దీలో పంపి యున్నారు. ఆ ప్లాన్ను ను రూల్సుతో దీసి పరిశీలించడ మైనది. 5 హెచ్.పి.ఎలక్ట్రికల్ మోటారు పిండిమిల్లు మరిమే ఏర్పరు కొనుటకు గాను ఈ కార్యాలయపు ప్రొసీడింగ్సు డి.డి.స్.నం.2376/85,హెచ్ 2, తే 9-7-86 దీలో పర్మిషన్ ఇవ్వడ మైనది.

గవరుమెంటువారి నుంచి భూమి ఉపయోగ మార్పిడి గురించి ఆ దేశములు పొందమని మరియు 10 హెచ్.పి.ఇ.ఎమ్.పిండిమిల్లుకి పర్మిషన్‌కి సమ్మతించమని, జనరల్ మేనేజరు డి.ఐ.సి., విశాఖ పట్నంగారు, వారి యొక్క లేఖ నం.2830/డి/86, తే 25-8-86దీలో కోరి యున్నారు.

నగరాభివృద్ధి సంస్థ వైస్ ఛైర్మన్‌గారు తే 22-10-86దీన ఇ. ఇ.11 మరియు ఎ.పి.11తో కలసి ఆ స్థలమును తనిఖీ చేసినారు. ఆ స్థలము పూర్తిగా నివాస స్థలమునకు దగ్గరగా ఉన్నదిని మరియు ఆ ప్రాంత ప్రజలకు శాశ్వత ఇబ్బందిగా ఉండుబడుననియు ఆదేశములిచ్చినారు. ఇందు మూలముగా మిగితా 5 హెచ్.పి.ఇ.ఎమ్.పిండిమిల్లుకి పర్మిషను ఇచ్చుటకు తిరస్క రిచడ మైనది. ఈ విషయమును ఈ కార్యాలయపు లేఖ ఆర్.సి. నం.3806/86, జి3, తే 28-10-86 దీద్వారా, జనరల్ మేనేజరు, డి.ఐ.సి., విశాఖపట్నం వారికి తెలియ పరుడ మైనది మరియు నకలు కూడా ధరఖాస్తుదారురాలుకు పంపడ మైనది.

ఆమె స్థలమునకి రువైపుల 15 హెచ్.పి.మరియు 30 హెచ్.పి.పరిశ్రమలు నిర్మించి బడినట్లు గాను మరియు ఆ ప్రాంతమును పరిశ్రమల ప్రాంతముగా మాష్టరు ప్లానులో నిర్ణయించినట్లుగాను, ఆమె తన లేఖ తే 24-1-87 దీలో వివరద పరిచెను. ఆ ప్రాంతములోని కొంతమంది ప్రజలు సంతకములు చేసిన నిరభ్యంతకర లేఖ కాపీని ఆమె సమర్పించెను.

ఆమె గ్రామోదయ స్కీము క్రింద ఎన్నుకొనబడినట్లుగాను మరియు ఆ విషయమును తిరిగి పునరాలోచించమనిరు, డిప్యూటీ డైరెక్టరు, డి.ఐ. సి., విశాఖపట్నం గారు, వారి యొక్క డి. ఓ. లేఖ నం.2504/డి/87 తే 22-5-87 దీలో వివరద పర్చినారు. జిల్లా కలక్టరు మరియు జనరల్ మేనేజరు, డి.ఐ.సి.విశాఖపట్నం వారు కూడా 10 హెచ్.పి.ఇ.ఎమ్.పిండిమిల్లుకి పర్మిషను ఇవ్వమని సిఫారు చేసినారు.

ఇందు మూలముగా అనకాపల్లి, వుడ్‌పేట టి.యస్.నం.362/ 8లో 10 హెచ్.పి.ఇ.ఎమ్. పిండిమిల్లు పర్మిషను గురించి ఆలోచించమని గవర్నమెంటుకు పంపుటకుగాను ఈ విషయమును బోర్డు ముందుంచడ మైనది.

66.

66. ఆమోదించడమైనది.

[illegible]

అధ్యక్షులు.